

దిలావర్‌పూర్ : ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన నాయకులు, అభిమానులు

# ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన నాయకులు

దిలావర్‌పూర్, డిసెంబర్ 1 : నిర్మల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని శుక్రవారం పార్టీ దిలావర్‌పూర్ మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కలిశారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచార వ్యూహాలు, గ్రామాల వారీగా జరిగిన పోలింగ్, పార్టీ కోసం పనిచేసిన అభిమానుల గురించి ఆయనకు వివరించారు. గ్రామాల్లో పార్టీ ఎంత మెజార్టీ వస్తుందనే విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రతీ గ్రామంలో కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా పనిచేశారని ఆయనకు వివరించారు. వారిలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్‌పీవీ రమణారెడ్డి, ఏలాల చిన్నారెడ్డి, పాల్దె అనిల్, దనే రవి, కోడే నవీన్, భోజారెడ్డి, భుజంగ్‌రావ్, గంగారెడ్డి, ఇప్ప నర్సారెడ్డి, ఒడ్నం కృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### నర్సాపూర్ (జీ) నుంచి..

నర్సాపూర్(జీ), డిసెంబర్ 1 : మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని నర్సాపూర్(జీ) మండలంలోని రాంపూర్, అంజనీ తండాతో పాటు, మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నర్సాపూర్ నుంచి జడ్పీటీసీ చిన్న రామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు కోంద్ర రమేశ్, ఎంపీటీసీ మల్లేశ్, గోపిడి గంగారెడ్డి, బర్కుంట గంగారాం, రాము, శంకర్, ఆయిటి మహేశ్, జాబీర్, మొయినొద్దీన్, జక్కన్న, రాంపూర్ నుంచి బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నవీన్, ఎంపీటీసీ నడిపోల రవి, జీవన్ రావ్, నారాయణ, శంకర్, అంజనీ తండా నాయకులు జాదవ్ శ్రీను, రాథోడ్ శ్రీను, బలరాం ఉన్నారు.



నర్సాపూర్ (జీ) అల్లోలను కలిసిన మండల నాయకులు



రథం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



బల్లెంలు పట్టుకొని రథం ముందు నడుస్తున్న భక్తులు

# వైభవోపేతం.. రథోత్సవం

## కనులపండువగా జైనథ్ లక్ష్మీనారాయణస్వామి శోభాయాత్ర

జైనథ్, డిసెంబర్ 1 : శ్రీలక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కార్తీక బహుళ పంచమిని పురస్కరించుకొని జైనథ్‌లో శుక్రవారం రథోత్సవం కనుల పండువగా సాగింది. శ్రీమన్నారాయణ నామస్మరణతో జైనథ్ మార్మోగింది. మహారాష్ట్ర, హైదరాబాద్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. ముందుగా రథం ముందర భక్తులు పురాతన ఆలయంలో దాచిన బల్లెంలను రంగు రంగుల పూలతో అలంకరించి, ప్రత్యేక వస్త్రధారణతో రథం ఎదుట యుద్ధ సైనికుల్లా నిలబడ్డారు. రథోత్సవ శోభాయాత్రను తిలకించారు.

### భక్తజన వాహిని మధ్య రథయాత్ర..

స్వామి వారి రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకు ముందు హోమం, పూర్ణకుంభం పూజలు నిర్వహించారు. వేద పండితులు ధీరజ్‌కుమార్ ఆధ్వర్యంలో జై శ్రీమన్నారాయణ అంటూ భక్తులు రథాన్ని ముందకు కదిపారు. మహిళలు మంగళ హారతులతో తరలివచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు భజన, సంకీర్తన కోలాటాలతో శోభాయాత్ర సాగింది. సమీప ఆంజనేయ స్వామి వద్ద నిర్మించిన ఓ మండపానికి రథం తగలగానే యుద్ధం సమాప్తి అయినట్లుగా భావించి, శోభాయాత్రను తిరిగి ఆలయం వద్దకు తీసుకువచ్చారు. రథానికి జాతర సందర్భంగా ఐదు రోజుల పాటు భక్తులు ప్యాలాలు, పుట్నాలు చల్లుతూ కొబ్బరికాయలు కొడుతూ పూజలు నిర్వహిస్తారు. సామాజిక కార్యకర్త బండారి దేవన్న, సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, రైతుబంధు కన్వీనర్ ఎస్ లింగారెడ్డి, టెంపుల్ ఈవో వామన్‌రావ్, మాజీ ఎండోమెంట్ చైర్మన్ పీ వెంకట రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

### స్వామిని దర్శించుకున్న డీఎస్పీ..

ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు సీవకరించారు. ఆయన వెంట సీఐ కోల నరేశ్, ఎస్ఐ పురుషోత్తం, నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, గణేశ్ యాదవ్, లస్మన్న, సంజీవ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



స్వామి సన్నిధిలో డీఎస్పీ ఉమేందర్

# కుటుంబ సభ్యులతో సరదాగా..

ఎదులాపురం, డిసెంబర్ 1 : ఎన్నికల నేపథ్యంలో 45 రోజులుగా బిజీబిజీగా గడిపిన ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న.. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. జిల్లా కేంద్రంలోని శాంతి నగర్‌లో గల తన నివాసంలో సతీమణి జోగు రమ, కుమారులు, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, యువ నాయకుడు జోగు మహేందర్, కోడళ్లు, మనువళ్లు, మనవరాలితో సంతోషంగా గడిపారు. కొన్ని రోజుల నుంచి ఎన్నికల ప్రచారంలో ఉడడంతో కుటుంబ సభ్యులకు సమయం ఇవ్వలేదు. ఓటింగ్ అనంతరం ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతూ సేద తీరుతున్నారు.



కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

# మ్యాథ్స్ ఒలింపియాడ్ పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 1 : వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీనివాస రామానుజన్ జయంతి(డిసెంబర్ 22)ని పురస్కరించుకొని నిర్వహించే అల్ఫోర్స్ మాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్ – 2024 గోడ ప్రతిని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గణిత శాస్త్రం వివిధ పోటీ పరీక్షలకు ఉపకరిస్తుందని, తద్వారా విజయం సాధించడం చాలా సులువుగా ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 17న ఉదయం 10 గంటలకు తెలంగాణలోని వివిధ అల్ఫోర్స్ పాఠశాలలు, కళాశాలల్లో ఈ పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలో మొదటి 3 స్థానాల్లో గెలిచిన విద్యార్థులకు ఈ నెల 22న శ్రీనివాసన్ రామనుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ గణిత దినోత్సవంలో అతిథుల చేతుల మీదుగా బహుమతులు, నగదు పారితోషికాలను ప్రదానం చేస్తామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరినిన వివరాలకు సెల్ నంబర్లు 91602 94441, 93982 30614, 92469 34441 లో సంప్రదించాలని సూచించారు.




అల్ఫోర్స్ మాథ్స్ ఒలింపియాడ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తదితరులు

# పార్టీ నాయకులతో విఠల్ రెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న విఠల్ రెడ్డి

భైంసా, డిసెంబర్ 1 : భైంసా మండలం దేగాం గ్రామంలో ముథోల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి శుక్రవారం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. పోలింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ఏ విధంగా జరిగిందో సమాలోచనలు చేశారు. ఇందులో కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



అధికారుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేసిన అధికారులు

# ఈవీఎం స్ట్రాంగ్ రూములకు సీల్

ఎదులాపురం, డిసెంబర్ 1 : ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూములకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం అధికారులు సీల్ వేశారు. జనరల్, పోలీస్ పరిశీలకులు నితిన్ కే పాటిల్, అశోక్ గోయల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్వోలు స్రవంతి, చాహత్‌బాజ్‌పాయ్, అధికారులు ఉన్నారు.